# పల్లకీలో శవం



ప్రాణం శ్రీనివాస శాస్త్రి

కథ



ఊరంతా పండుగ చేస్తూ ఇంటింటి దగ్గరా ఆగుతూ మేళతాళాల పట్టుబట్టల పన్నీటి గంభాల పిల్లల కేరింతల పల్లకీ ఒక సరదాలా సాగుతోంది!

ఆ పల్లకీలో ఓ శవం...

చాకలి సుబ్బాడి పల్లకీ చాలా రోజుల తరవాత ముస్తాబు చేసుకొంది.

సుబ్బాడు పల్లకీని నమ్ముకోటం మానేసి కులవృత్తి చేసుకు బతుకుతున్నట్టు-కాదు కాదు-చాకలి బట్టల కుల వృత్తిలో పల్లకీ తరుగయిపోయింది.

చుట్టుపక్కల నాలుగైదు ఊళ్లకి సుబ్బాడి పల్లకీయే పెళ్ళిళ్ళు చేసేది.

"మడుసులు పల్లకీని . ఒదిలేసారు. పల్లకీ ఎక్కాలనే పిల్ల మనసు ఈ రోజుల్లో పెళ్లి కొడుకులకి లేదు. పెళ్లి కొడుకులు కాబోయే అలి ఏంచి డబ్బులు దండుకోడం మరిగాక సిన్న సిన్న సరదాలు, సిట్టి సిట్టీ తగవులూ పోయి పెళ్లిళ్లు నీతి తప్పాక ఈ రోజుల్లో నా పల్లకీలో ఊరేగేదెవళ్లు!" అని బాధ పడేవాడు! ఇప్పుడలా బాధ పడడం మానేసాడు. ఓ గాడిదను సంపాదించాడు. పల్లకీకి మేలు రకం భర్తీ దొరికింది.

పల్లెటూళ్లల్లో కూడా కొత్త జంటలు పల్లకీల్లో ఊరేగక పోతే సుబ్బాడికొచ్చిన నష్టం లేదు. కానీ పల్లకీ ఎక్కాలనుందని సర్దా పడే పెళ్లి కొడుకెవరైనా ఉంటే తన పల్లకీ మళ్లీ ముస్తాబవదా అని ఓ సరదా సుబ్బాడి గుండెల్లో రహస్యంగా ఒక కోరికగా పేనరుకుంది.

వాడి గాడిద గడ్డి తింటూ చాకి రేవు దగ్గర వాడికి సాయపడుతోంది.

వాడి పల్లకీ వాడి గుడిసె వెనకాల ఓ పందిరి కింద ఎండకి ఎండకుండా వానకి తడవకుండా దేని కోసమో తపస్సు చేస్తున్నట్టు ఉండిపోయింది.

పల్లకీలో శవం మౌనంగా రోదిస్తోంది.

తండ్రి కోసం తాను చేసుకొన్న "అనుకోని ఆత్మహత్య" గుర్తుకు తెచ్చుకుంటోంది శవం.

తండ్రి

పేరు సూర్యారావు!

అతనికి ఒకే ఒక్క కూతురు. ఇద్దరు భార్యలు!!

రెండు పెళ్ళిళ్లు చేసుకున్నాడు-కట్నం కోసం. కూతురి పేరు సుభద్ర. కూతురుని కన్నందుకు పెద్ద భార్యని బాలింతగా ఉన్నప్పుడు కొట్టిన పశువు.

పల్లకీలో శవం ఊహ చేసుకుంటోంది. తండ్రి దెబ్బలికి తల్లడిల్లిన తల్లి బాలింత రోదనని. అప్పుడు అమ్మ పక్కలో తొమ్మిది రోజుల తను కళ్లు విప్పని తను ఉలిక్కి పడి ఏడ్చిందిట. ఇప్పటికీ చెబుతుంది అమ్మ.

కూతుర్ని కన్నందుకు అమ్మని వదిలేసిన నాన్న ఇంకో పిన్నిని తెచ్చుకున్నాడు. ఈ విషయం కూడా అమ్మ చెబుతుంది-నవ్వుతూ. అమ్మ నాన్నని క్షమించదు. కాని క్షమించకపోవడం మినహా ఇంకేమీ చెయ్యలేదు. అందుకే నవ్వుతుంది. వెక్కిరింత లేని కోపపు నవ్వు నవ్వుతుంది.

అమ్మ తనకి లాగూ, చొక్కా తొడిగేది. క్రాఫింగ్ చేసేది. బొట్టూ కాటుకా పెట్టేది కాదు. మగ పిల్లాడిలా పెంచింది. సుభద్ర అని పిలిచేది కాదు తనని. భద్రీ, భద్రిగా, భద్రరావ్ అని పిలిచేది. స్కూల్లో తోటి ఆడపిల్లలు తనను వింతగా చూసేవారు. వాళ్లు తన మగ వేషానికి అలవాటు పడిపోయారు. అలవాటు కానిది తనకే. అమ్మని ఓ రోజు అడిగేస్తే అమ్మ మళ్లీ

నవ్వుతూ చెప్పింది "నిన్ను కొడుకుగా కన నందుకు మీ నాన్నకి నా మీద ఏవగింపు. నిన్ను కూతురిలా కాకుండా కొడుకులా పెంచుకుంటున్నా-మీ నాన్న సంతోషిస్తా రేమో అని"

ఈ మాట చెప్పగా మా నాన్న సూర్యా రావు మీద తనకి కోపం పెరిగి పోయింది. సూర్యారావంటే అసహ్యం..చిరాకు..ఎప్పుడూ పిన్ని దగ్గర ఉండేవాడు. బిజినెస్ చేసే వాళ్ళు. అప్పుడప్పుడు అమ్మ దగ్గరకి వచ్చే వాడు.

అమ్మకెపుడూ మూడే చీరలుండేవి. అందులో ఒకటి మంచిది. నాన్న వచ్చినప్పుడల్లా అమ్మ అదే మంచి.చీర కట్టుకునేది.

నాన్న సూర్యారావు ఎప్పుడూ తనని దగ్గరకి తీసుకునే వాడు కాదు. అమ్మతో ఎప్పుడూ డబ్బు లెక్కలు మాట్లాడేవాడు. ఒక్క రోజే ఉంటే అమ్మతో గొడవ పడి వెళ్ళిపోయేవాడు. రెండు రోజులుంటే రెండో రోజు అమ్మని కొట్టేవాడు. కొన్ని రూపాయలు జేబు లోంచి తీసి విసిరి అస హ్యంగా ఊగుతూ వెళ్ళిపో యేవాడు.

నాన్న సూర్యారావు మనిషిలా కాకుండా రూపాయ నోట్లతో చేసిన గేదె బొమ్మలా కనిపించేవాడు తనకి.

నాన్న రెండ్రోజులు కాకుండా-ఒక్క రోజే ఉంటే బాగుణ్ణు అని దేముడికి తాను మొక్కు కోడం అమ్మకి తెలుసు.

## నిమ్మీ అదృష్టం

బొంబాయి సెంట్రల్ స్టేష న్‌కు దగ్గర్లోనే ఒక చిన్న గేరేజ్ వుంది. చిత్రసీమలో తన ప్రత్యేక ఇమేజ్‌ను స్థాపించుకున్న నిమ్మీ బొంబాయిలో మొదట్లో ఆ గేరేజి లోనే కాలం గడిపింది.

మురికికూపం లాంటి ఆ ప్రదేశంలోని గేరేజిలో వుంటూ ఆకలికి తట్టుకుంటూనే అక్కడి దుర్వాసనను పీల్చుకోడానికి అల వాటు పడిపోయింది. ఈ మురికి కూపంలోనే తనకో ఆశా కిరణం కనిపించిందని చెప్తుంది నిమ్మీ. ఆ ఆశాకిరణమే తనను జీవితంలో నిలదొక్కుకునేలా చేసింది. తర్వాత, తన అదృష్ట రేఖ మారి పోయింది.

- ఎ.పి.

నాన్న అంటే

అమ్మని కొట్టే, నన్ను తిట్టే, నాన్న అంటే-జమగాడు.

మగ బట్టల్లో ఉన్న తనకి 'మగ' అనే ఆలోచనే ఒక భయం.

ఓసారి మగ బట్టల్లో ఉన్న తనని నాన్న ఒళ్లో కూర్చోబెట్టుకున్నాడు.

"ఒసే ఈ కోతికి పెళ్లెలాగే చెయ్యడం. ఒంటి రంగు నలుపు-అంటే పది వేలు. శరీరం లావు-పేసుకో ఇంకో 20 వేలు. చూడబోతే ఆరడుగులు ఎదిగేసేట్టుంది. పొట్టా ఇంకో 30 వేలు. ఈ ముండకి పెళ్లి కొడు కుని తేవాలంటే కనా కష్టంగా ముష్టి వెధవ కిచ్చినా 70 వేలు కట్నం లేనిదే కుదర్దు" అన్నాడు.

"కట్నం పోతురా జాలకిచ్చి చెయ్యను నా కన్న తల్లిని" అంది ఆ మాటకి సమాధానంగా నాన్న సూర్యారావుతో అమ్మ.

నాన్న సూర్యారావుని చంపేయాలని మొదటిసారి అనుకుంది తను.

సుబ్బడి పల్లకీకి కబురొచ్చింది.

అప్పుడు వాడు చాకి రేవు దగ్గరున్నాడు. వాడి గాడిద గడ్డి మేస్తోంది. చాకిరేవు బాన వాడి గుడ్డల మోతకి లయ వేస్తోంది. ఉతికి వేసిన



బట్టలు దండేలకి ఎగురుతున్నాయి.అప్పుడు పెళ్లివాడు అక్కడికి వగరుస్తూ వచ్చి సుబ్బడికి కబురు చెప్పాడు.

"మునసబు గారి అల్లుడు గారు మాయాబజారు సినిమాకెళ్తాడంట. బేగ రమ్మన్నాడు నిన్ను." అంటూ.

విషయం ఏమిటంటే-

మాయా బజారు సినిమా మళ్లీ ఆడు తోంది మార్కెట్‌లో. మునసబు గారి కొత్త ల్లుడు గారు ఊళ్లోకి దిగారు నిన్ననే. పట్నం మనిసికి పొద్దు గడవక కొత్త పెళ్లాంతో మార్కెరు సినిమాకి బయల్దేరారు. బస్సు దొరికింది కాదు. ఊళ్లో ఉన్న ఒక్క ఒంటెద్దు బండికి కబురంపితే పురుగు మందు కలిపిన కసువు మేసి ఎద్దు కాళ్లు బారజాపుకుని పడి ఉంది. ఇప్పుడు అర్జెం టుగా సుబ్బడు పల్లకీ బైటికి తియ్యాల. లేకపోతే మునసబు గారికి అల్లుడి ముందు అగుమానం.

మునసబు అల్లుడిగారి 'మాయా బజారు' ముచ్చట తీర్చాడు సుబ్బడు. ఐదు రూపాయలు సంపాదించ పెట్టింది పదిహే నేళ్ల తరవాత పల్లకీ. తానుపీ సారా కొట్టులో తిరింది కాని-

పెళ్లి కొడుకునీ, పెళ్లి కూతుర్నీ దివి టీలతో మేళతాళాలతో ఊరేగించాలన్న కోరిక మాత్రం సుబ్బడికే మిగిలిపోయింది.

పల్లకీలో శవం ఉలిక్కి పడింది పెళ్లి కూతురి పలకరింపుతో, ఎవరింటి దగ్గరో ఆగింది పల్లకీ. ఓ బామ్మగారు పెళ్లి కొడు కుని మొహం మీద మొహం పెట్టి పరీక్షగా చూస్తోంది. "బామ్మగారు చూస్తారు తలకా యెత్తరేం?" అంది పెళ్లి కూతురు. శవం ఉలిక్కి పడి తలెత్తింది. బామ్మగారు బుగ్గలు తడిమి "చందమామే దొరికిందే నీకు పిల్లా" అంది పెళ్లి కూతురుతో. పెళ్లి కూతురు అత్యవసరంగా సిగ్గు పడింది బామ్మగారు కోప్పడుతుందేమోనని.

పల్లకీలో శవం కొరినాబంది సరదాల పరదాల మాటున నిప్పు లాంటి నిజం తలచుకొని.

ఓసారి

అంటే రెండేళ్ల క్రితం

భాద్రీ, భాద్రిగా, భద్రరావూ అని అమ్మ పిలిచే తనకి, ముష్టివాడికిచ్చి చెయ్యాలన్నా 70 వేలు పొయ్యాలని కూతురి ముఖంలో ఖర్చు పద్దులు చూసి నాన్న సూర్యారావు నిట్టూర్చిన తనకి పెళ్లీడు వచ్చిందన్నాడు.

"పండిన మొగలి పొత్తు వంటి పరి మళం గల ప్రారంభ యౌవనము నిండిన ఆరోగ్యవు నా కళ్ల ముందు విరిసిన నంది వర్ధనం పువ్వుల మధ్య"... ముఖం మీద లక్ష రూపాయల ఖర్చుతో తను నాన్న సూర్యారావుకి ఎలా కనిపించిందో తెలి యదు.

"ఓసే! ఈ ముండని ఎలాగూ మగ వెధవలాగా పెంచావు. అదేదో ఆపరేషనొ చ్చిందట. మగవాడిలాగా మార్చి పారే స్తాను. డాక్టర్ బిల్లు ఎంతవుతుందీ-మహా అయితే పది వేలు. మార్కెట్‌లో నిలబె ట్టామంటే కట్నం ఒడుక్కోవచ్చు" నాన్న సూర్యారావు అమ్మతో జోగేసాడు.

అంతే-

ఎప్పుడో చిన్నప్పుడు తల్లి బాలింత పక్కలో కెవ్వుమన్న పసి గుడ్డు అయిపో యింది తను.

ఆత్మహత్య చేసుకోవాలనిపించింది నాన్న సూర్యారావు మాటకి. తన చదువు ఆ ఆలోచనకి అడ్డొచ్చింది.

సుబ్బడి పల్లకీ ముస్తాబవుతోంది. ముఖ్‌మల్ జలతారు, పూసలు, చమ్కీ,

రంగుల గాజు ముక్కల గోటు, కుచ్చుల తో రెండు రోజులు అలంకరించాడు సుబ్బడు.

సరిగ్గా అంతకంతా కళ నాయుడు గారమ్మాయి ముఖంలో కనిపిస్తోంది. పేరు రమణి.

"రమణకి సంబంధం కుదిరిందట"

"పెళ్లి కొడుకు పెద్ద చదువులు చదివాట్ట... హైదరాబాద్ సంబంధ మట. ఒకడే కొడుకట..."

"కట్నం ఎంతిస్తు న్నారో"

"ముప్పై వేలని అంటున్నారు. కట్నానిదే ముందమ్మా... నాయుడి గారికేం లోటు.... పసుపు కుంకుమా కింద ఐదెక రాలు రమణికి ఇస్తు న్నాట్ట...."

"రమణికి పెళ్లంటే ఈ జిల్లా మొత్తానికి గవ ర్నమెంటు వారు సెలవు ప్రకటించెయ్యాల్సిందే... ముచ్చటైన పిల్ల కాదు టండీ"

ఊరంతా సంబర పడింది.

ఒక ఆడపిల్లకి పెళ్లవుతుంటే అంతా సంతోషించే పాత కాలపు ఊరది.

నాయుడుగారు ఈ పెళ్లికి భూమ్యాకా శాలు ఏకం చెయ్యడానికి నిశ్చయించారని కార్చిచ్చులా వార్త వ్యాపించింది. ఇక ఊళ్లో చ్చి. ఆ ఊరు మీద పడడం తరువాయి. ఈ పెళ్లికి పల్లకీ ఉండాల్సిందే అని నాయు డుగారు కాబోయే వియ్యంకుణ్ణి కట్టడి చేసారు.

"పెళ్లి కొడుకుని అడగాలండీ... ఈ విమానాల రోజుల్లో పల్లకీ ఎక్కాలంటే వాడేమంటాడో".

"విమానాలదేముంది. స్పుత్నిక్‌లు కూడా ఉన్నాయి. కానీ అవి పెళ్లి ఊరే గింపుకి బాగుంటాయం టారా?" నాయుడు గారు, చిన్న కుండ బద్దలు కొట్టారని వియ్యంకుడు అర్థం చేసుకున్నాడు. 30 వేలు కట్నం ఐదె కరాల పసుపు కుంకుమా 20 తులాల బంగారం ఇస్తానంటే పల్లకీ దగ్గర పేచీ కూడ దని లెక్కకట్టి లాభం ఆలోచించి 'నా పేరు సూర్యారావు' అని మీసం మెలేసాడు ఆయన.

సుబ్బడికదేమీతెలి యదు.

లోకంలో తన పల్లకీ కోసం ముచ్చట పడే పెళ్లి కొడుకులు న్నారని సంతోషపడ్డాడు. వాడి పల్లకీకి చాన్నా ళ్లకి మళ్లా పెళ్లి కళ వచ్చింది.

పల్లకీ సాగుతోంది.

ఊరంతా పండగ చేస్తూ ఇంటింటి దగ్గరా ఆగుతూ మేళతాళాల పట్టుబట్టల పన్నీరు గంధాల పిల్లల కేరింతల పల్లకీ ఒక పరదాలా సాగుతోంది.

ఆ పల్లకీలో ఓ శవం... పేరు సుభద్ర.... ఇప్పుడు భద్రి, భద్రిగాడు, భద్రరావు...

"అకలుషితపు యౌవనోల్బణంతో కళ్లల్లో ఆకాశాల ఆశల మేరు చందనీయ

### ఒకసారి వీరిలా అన్నారు

వ్రాసేటప్పుడు నా హృద యంలో గొప్ప ఉత్సాహం, ఉద్రేకం మండుతూ ఉంటుంది.

-చెలం

### ఒకసారి వీరిలా అన్నారు

మనం రాసిన దానికి నిర్ణ యాధికారి పాఠకుడే. మనం ఏదో రాసినా పాఠకుడి కోసమే! 'పాఠ కుడికీ జై' అనుకుని మనం రాయడం మొదలు పెడితే పాఠ కుడు కూడా కొన్ని రోజులు పోయాక 'రచయితకీ జై' అనొ చ్చు అంతే.

-తంబు



కట్టుకున్నా" పెళ్లి కూతుర్ని ఆర్తిగా ఆలిం గనం చేసుకోవాలనుకుంది.

మనిద్దరినీ శవంలాంటి ఒక వ్యవ స్థని పల్లకీలో కూర్చోబెట్టి ఊరేగిస్తున్నా రని చెప్పాలనుకుంది.

పల్లకీ సాగుతోంది శవ యాత్రలా!

('పల్లకీలో శవం' పేరు సూచించి దానికి తగ్గ కథ రాయమని అడిగిన మిత్రుడు కథల మూర్తి రాజా దాటికి కర చాలనంతో-రచయిత)

## సాహిత్య వార్త

● జూలై 2న హైదరాబాద్‌లో కొంత మంది మేధావులు, రచయితలు కలిసి 'తెలుగు హితవరులు' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలి సమావేశం రవీంద్ర భారతిలో జస్టిస్ ఆవుల సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు వావిలాల గోపాలకృష్ణయ్య, డాక్టర్ నండూరి రామ కృష్ణమాచార్య, మహీధర రామమోహన రావు, మధురాంతకం రాజారాం, ఆర్.ఎస్.సుదర్శనం, పురాణం సుబ్రహ్మణ్య శర్మ, రాంభట్ల కృష్ణమూర్తి జి.కృష్ణ, డాక్టర్ బి.రామరాజు, డాక్టర్ చేకూరి తెలుగు అకాడమీ డైరెక్టర్ వి.కొండల రావు, సి.ధర్మారావు, కోడూరి కాశీ, ముక్తవి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సంస్థ తెలుగు జాతి శ్రేయస్సుకు తద్వారా భారత శ్రేయస్సుకు కృషి చేస్తోందని, సాహిత్య అభిరుచులను సంస్కరిస్తుందని నిర్వాహకులు తెలియజేశారు.

● *జూన్ 28 నుంచి జూలై 8 వరకు హైద్రాబాద్‌లోని మాక్స్ ముల్లర్ భవన్‌లో ప్రఖ్యాత చిత్ర కళాకారుడు టి.వైకుంఠం, పెయింటింగ్స్, డ్రాయింగ్స్ ప్రదర్శన జరిగింది. తనదైన విశిష్టమైన జానపద శైలిలో కృషి చేస్తున్న వైకుంఠం చిత్ర ప్రదర్శనను నగరంలో ప్రముఖులు, మేధావులు రచయితలు తిలకించారు.

● *అమలాపురం 'ఎక్స్‌రే' సాహిత్య మాస పత్రిక వారు ఉత్తమ కవితకు '1969 ఎక్స్‌రే అవార్డు' ఇవ్వడానికి నిర్ణయించారు. ఈ కవిత కింద 300 రూపాయల నగదు, 200 రూ. విలువైన శాశ్వత షీల్డు ఇస్తారు. మిగతా వివరాలకు 'ఎక్స్‌రే కొట్లారి హౌస్, అమలాపురం.' వారిని సంప్రదించాలి.